ప్రజా సమస్యలపై పోరాడేది సీపీఐ

విశాలాంధ్ర - మందస : ప్రజా సమస్యలపై పోరాడేది సిపిఐ పార్టీ అని జిల్లా సిపిఐ నాయకులు చాపర సుందర్ లాల్ అన్నారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శాఖ సమావేశం మందస మండలం సవర పద్మాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చాపర సుందర్లాల్ మాట్లాడుతూ.. సిపిఐ నిరంతరం ప్రజా హక్కులపై పోరాటం చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రచారం చేసుకున్న నాయకులు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సవర హరికృష్ణ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుంది

జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : వైజ్ఞానిక ప్రదర్శనతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి విచ్చేసి జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన గ్యాస్ లీకేజీ డిటెక్షన్, కెజిబివి, పొందూరు, మైక్రో ఆల్గే టెక్నాలజీ పై మోడల్ స్కూల్, పురుషోత్తపురం, జిల్లా పరిషత్ హైస్కూల్, వప్పంగి నుండి సర్వైలెన్స్ కారు విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ఆయన సందర్శించి విద్యార్థులు ప్రాజెక్టులపై ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు. జిల్లాలో పాఠశాలల స్థాయిలో డిశంబరు 28న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించగా 916 ప్రాజెక్టులు తయారు చేసి విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో డిశంబరు 30న నిర్వహించగా వాటిలో ఉత్తమమైన ప్రాజెక్టులను 93 ను ఎంపిక చేశారు. 93 ప్రాజెక్టులలో ఉత్తమమైన 6 ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందని జిల్లా సైన్స్ అధికారి కుమార స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ తిరుమల చైతన్య, ఎపిసి శశిభూషణ్ రావు, డిప్యూటీ డిఇఓలు ఆర్ విజయ కుమారి, విలియమ్స్, జిల్లా సైన్స్ అధికారి కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వాహనచోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

ఎస్.ఐ నిహార్

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వజ్రపుకొత్తూరు ఎస్.ఐ నిహార్ అన్నారు. శుక్రవారం బైపల్లి గ్రామ బస్టాండ్ దగ్గర యువకులకు, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైక్ మీద వెళ్లేటప్పుడు మొబైల్‌ల్లో మాట్లాడుతూ నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు మీద వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని లేకుంటే 2వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలంటే సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదపడతాయని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. నగరంలోని ఉమెన్స్ కాలేజ్ పక్కన ప్రభుత్వ హైస్కూల్లో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా శుక్రవారం పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. విద్య కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు నోట పుస్తకాలు, బ్యాగ్లు, యూనిఫారాలు అందిస్తుందని శంకర్ గుర్తు చేశారు. విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ కూడా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పర్యటించి లోటుపాట్లును తెలుసుకొని యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తున్నారన్నారు. ఇటీవల ప్రభుత్వం ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారని, దీనికి ఉపాధ్యాయులు కృషితోనే విజయవంతం అయిందని ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, జిల్లా విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు తమ్మినేని ఆత్మీయ పరామర్శ

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని బొడ్డేపల్లి ఎట మరియు ఆమదాలవలస గేటులలో పలు కుటుంబాలను గురువారం మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పరామర్శించారు. ఇటీవల బొడ్డేపల్లి పేట వార్డులో బెండి వీరభద్ర రావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. అతని కుటుంబాన్ని పరా మర్శించారు. మృతికి గల కారణాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆమదాలవలస గేటు వార్డు చెందిన జల్లేపల్లి రామారావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అల్లం శెట్టి ఉమా మహేశ్వరరావు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ముత్తా విజయ్, మామిడి రమేష్, కూన రామకృష్ణ, పొదిలాపు తిరుపతి, సాదు చిరంజీవి, సనపల రాజు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీ భాయ్ పూలే జయంతి

విశాలాంధ్ర - టెక్కలి : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రీ భాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. టి.గోవిందమ్మ చేతుల మీదగా సావిత్రీ భాయ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి, దీప ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సావిత్రీ భాయ్ నీ ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించాలని, విలువలతో కూడిన విద్య నేర్వాలని చెప్పారు. అనంతరం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి సతీష్ కుమార్ ప్రసంగిస్తూ స్త్రీ లోకానికి మణి పూస సావిత్రీ భాయ్ పూలే అని చెబుతూ ఆమె స్త్రీ జాతి అభ్యున్నతి కీ ఎట్లా పాటుపడిందీ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కో- ఆర్డినేటర్, కళాశాల ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ డా. వై లీలా పద్మజ, బి.ఝాన్సీరాణి, సి.కవిత, తేజోవతి, సూహారిక మొదలైన అధ్యాపక బృందం,ఇంకా విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - టెక్కలి : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టెక్కలి సెక్టర్ నందిగాం మండల పరిధిలో పీఎంజే నూతన అంగన్వాడి కేంద్రాలకు సహాయకురాలు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని టెక్కలి ఐసిడిఎస్ అధికారిణి శోభారాణి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. టెక్కలి ప్రాజెక్ట్ నందిగాం మండల పరిధిలో ఆర్.జె.బొడ్డపాడు పంచాయతీ బైరి బొడ్డపాడులో 1 పోస్టు (ఎస్టి), సవర నీలాపురంలో 1 పోస్టు (ఎస్టి), కల్లాడ పంచాయతీ కందుల గూడెం లో 1 పోస్టు (ఎస్టి) ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించి తేదీ 03.01.2025 నుండి తేదీ 10.01.2025 సాయంత్రం 5:00 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అంగన్వాడి పోస్టులకు 21 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు ఉండి, 7వ తరగతి ఉత్తీర్ణపొంది, అదే గ్రామంలో వివాహితై ఉండాలన్నారు. మిగిలిన వివరాల కోసం సంబంధిత టెక్కలి ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - మందస : మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని, బానిస కావొద్దని, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు బలి చేసుకోవద్దని, కాశీబుగ్గ రూరల్ సి.ఐ ఎం.తిరుపతిరావు అన్నారు. గురువారం సువర్ణాపురం జెడ్.పి ఉన్నత పాఠశాలలో సంకల్పం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు విద్యా సంస్థలకు మంచి పేరు తేవాలని కోరారు. చెడు అలవాట్లుకు బానిస కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం చదువుతున్న పాఠశాల విద్యార్థులు మోటారు వాహనాలు నడపడం చట్ట వ్యతిరేకమని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - కవిటి : మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచిన సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి.శాంతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవిటి మండల విద్యా వనరుల కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే విగ్రహానికి పుష్పమాల అలంకరణ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయిని ఆనింగి విజయ ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ మహిళలు ఇటు బోధనా విధులు నిర్వర్తిస్తూనే అటు కుటుంబ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తూ ముందంజ వేయడానికి సావిత్రి బాయి పూలే వంటి వారు మార్గదర్శకులని చెప్పారు. అట్టాడ కృష్ణవేణి, బల్లెడ భారతీదేవి, బల్లెడ ఉషారాణి సావిత్రిబాయి పూలే సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కవిటి మండలంలో మహిళా ఉపాధ్యాయులు హాజరయ్యారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో భాగస్వామ్యులైన ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ 1938, యుటిఎఫ్ లకు మహిళలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధులు బల్ల ధర్మారావు, గుడియా వంశీ, గేదెల జానకిరావు, సీతంనాయుడు పాల్గొన్నారు.

ఎటువంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయండి

టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి లోపాలు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని టెక్కలి ఆర్డిఓ ఎం. కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన మెళియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక ఎస్.డి.ఆర్.ఆర్.ఎం. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైతం ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లకు సంబంధించి అధ్యాపకులతో మాట్లాడారు. విద్యార్థులు భోజనాలు చేయనున్న వరండాను పరిశీలించారు. విద్యార్థుల కొరకు కళాశాలలో ఏర్పాటు చేసిన డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను పరిశీలిస్తూనే, ఇక్కడ స్టూడెంట్స్ ఎంతమంది ఉన్నారు, తదితర వాటి వివరాలు తెలుసుకుంటూనే ప్రతి ఒక్క అధ్యాపకులు రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలని ప్రతి ఒక్కరిని వేర్వేరు విభాగాలలో ఇన్వాల్వ్ చేయాలని మధ్యాహ్న భోజనం పథకంలో విద్యార్థులతోపాటు అధ్యాపకుల సైతం భోజనాలు చేసినట్లయితే మంచి మెసేజ్ చేరుతుందన్నారు. కళాశాలకు సంబంధించి గ్రౌండ్ బాగోలేదని సరిచేయాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలకు సందర్శించిన ఆర్డీవో కృష్ణమూర్తికి సన్మానించారు. ఈ సందర్శనలో ఆర్డీవో కృష్ణమూర్తితో పాటు స్థానిక కళాశాల ప్రిన్సిపల్ పైడి పద్మావతి, డిప్యూటీ తహసిల్దార్ రాము, మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి పద్మనాభరావు, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు ఇ. మాధవరావు, సంజయ్ కుమార్ నాయక్, ఎస్. భాస్కరరావు, టీ. మాధురిదేవి, ఎన్. సంతోష్ కుమార్, పి రోజా, వై. కృష్ణకుమారి, ఎస్. నలినికుమారి, వీఆర్వో సోమేశ్వరరావు, కార్యదర్శి చింతల అప్పారావు, ప్రసాద్, కళాశాల సిబ్బంది తదితరులున్నారు.

ఆన్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ విజయవంతం

విశాలాంధ్ర - రణస్థలం : పైడిభీమవరం గ్రామంలో ఉన్న ఎపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్ - 4 ఫ్యాక్టరీలో "మిథనాల్ సాల్వెంట్" పైపు లైను నుండి లీక్ అయినట్లు ఆన్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ ఆన్-సైట్ మాక్ డ్రిల్ లో జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ రాం బాబుతో పాటుగా ఎన్డీఆర్ఎఫ్ టీం, జిల్లా అగ్ని మాపక అధికారి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వారు పాల్గొన్నారు. వీరు ఫ్యాక్టరీలో ఉన్న కార్మికులను ఉద్దేశించి మాట్లా డుతూ ఈ మాక్ డ్రిల్ పురోగతి కొరకు కొన్ని సూ చనలు ఇవ్వడం జరిగినది మరియు వాటిని తప్పకుండా పాటిస్తామని ఫ్యాక్టరీ మేనేజర్ మదన్ కుమార్ తో పాటుగా భద్రతా అధికారి సంపత్ రెడ్డి హెచ్.ర్ అండ్ అడ్మిన్ అధికారి కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆటల్లో రాణించి చదువుల్లోనూ రాణించాలి

జోనల్ గ్రిగ్స్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మైదానంలో గట్టిగా ఆడితేనే క్లాస్‌రూమ్‌లో బాగా చదవగలుగుతారని, ఎనర్జీని ఖర్చు పెట్టడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకొని పాఠాల మీద శ్రద్ధ పెరుగు తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శుక్రవారం సింగుపురం ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో 77వ అంతర పాఠశాలల జోనల్ గ్రిగ్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గుర్తింపు రావాలంటే ఒక్క నేషనల్ మెడల్ కొడితే సరిపోతుందని, మిగిలిన ఏ ఫీల్డ్‌లోనూ జీవితాంతం కష్టపడినా దేశం గుర్తించడానికి ఎక్కువ సమయం పడుతుందన్నారు. స్పోర్ట్స్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినవారు చాలామంది ఉన్నారని, క్రీడలు కేవలం శారీరక వ్యాయామంగా మాత్రమే కాకుండా మానసికంగా విద్యార్థులను బలవంతులను చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పీఈటీలు, పీడీలు, ఒలింపిక్ అసోసియేషన్ నుంచి సుందర్రావు మాస్టారు, మెంటాడ సాంబమూర్తి పాల్గొన్నారు.

జేబీటీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - జలుమూరు : సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా సారవకోట మండలం అవలగి పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు అందరికీ చిరు సత్కార కార్యక్రమాన్ని పాఠశాల వ్యవస్థాపకుడు జోగు మహంతి మోహన్ గాంధీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె జన్మదినాన్ని అంకెల రూపంలో కుర్చో పెట్టినట్లు తెలిపారు. ఆమె బాల్యంలోనే వివాహం చేసుకొని భర్త సహకారంతో వివాహం తర్వాత కూడా చదువుకొని మొట్టమొదట మహిళా ఉపాధ్యాయులుగా చరిత్ర సృష్టించిన ఘనత ఆమెదని మోహన్ గాంధీ అన్నారు.

రెవిన్యూ ఉద్యోగుల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రెవెన్యూ ఉద్యోగుల డైరీ, క్యాలెండర్, ఏపీజేఏసీ అమరావతి క్యాలెం డర్‌ను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర రావు, శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సాయి ప్రత్యూష, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి.ఎ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు, ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ కె.శ్రీరా ములు, ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం చైర్మన్ కె. ప్రవల్లిక ప్రియ, జిల్లా కార్యదర్శి బి.వి.వి రాజు, ట్రెజరర్ మురళీధర్ నాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎస్.దిలీప్ చక్రవర్తి, ఎ.సింహాచలం, ఎస్.వి.రమణ జనరల్ సెక్రటరీ, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు డి. సోనికిరన్, పలాస రెవెన్యూ డివిజన్ యూనిట్ అధ్యక్షులు కె.రామారావు, బి.శ్రీనివాసరావు, జి.వెంకటరమణ, రామలింగం, గ్రేడ్ 2 వీఆర్వోల సంఘం సభ్యులు స్పందన అనూష, రాంజీ, కోమలి, ఇజాజ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

108 సిబ్బందికి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - టెక్కలి : జిల్లా ఆసుపత్రి ఆవరణలో 108 సిబ్బందికి శుక్రవారం జిల్లా ఏఈఎంఎస్ ఓఈ రంగాప్రసాద్ పర్యవేక్షణలో ఆన్ జాబ్ ట్రైనర్ నెయ్యిల కృష్ణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో 108 సిబ్బందికి నూతన పోకడలకు అనుగుణంగా తరగతులు నిర్వ హించారు. గర్భిణీలకు ప్రసవ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నవజాత శిశువుల కు చేసే ప్రథమ చికిత్స, పిసిఆర్ డాక్యుమెంటేషన్ మరియు 108 అంబులెన్స్‌లో ఉండే పరికరాలు, మందులు వాటి ఉపయోగాల గురించి శిక్షణ ఇచ్చారు.

సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త

ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబయోగి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్తని గిరిజన సంఘ నాయకులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు వాబయోగి అన్నారు. మెళియాపుట్టి మండలం కేంద్రంలో గల ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యా లయంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్య నిరాకరిస్తున్న కాలములో మహిళలు మరింత అణిచివేత గురై రెండవ తరగతి శ్రేణులుగా చూడబడుతున్న రోజుల్లో తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే వద్ద విద్య అభ్యసించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత తొలి ఉపాధ్యాయిని, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్తని కొనియాడారు. మహిళలంతా చదువుకోవాలని ఆమె 9 మంది విద్యార్థులతో మహారాష్ట్ర, పూణే ప్రాంతంలో మొదట పాఠశాల ప్రారంభించి ఉపాధ్యాయునిగా వెళుతున్న క్రమంలో అనిచివేతకు గురై, ఎన్నో అవమానాలను ఎదుర్కొని అణగారిన మహిళలు ప్రజలకు ఆశాజ్యోతిగా నిలబడ్డారాన్నారు. భర్త జ్యోతిరావు పూలే సహకారంతో తనను తాను మరింత అకుంఠ దీక్షతో సమాజంలో మార్పు తేవాలని సమాజం ముందుకు నడవాలంటే మహిళాలకు విద్య అవసరమని చెప్పిన ఉపాధ్యాయుని, తొలుగురు సావిత్రిబాయి అని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో వాబయోగితో పాటు దీనబంధుపురం సర్పంచ్ ప్రతినిధి సవర వెంకటేష్, ముకుందపురం సర్పంచ్ సవర భాస్కరరావు, గొందర లక్ష్మణరావు, ఎస్. గణేష్, ఆంపురం సర్పంచ్ డి.జమ్మయ్య, మాజీ సర్పంచ్ సవర వర్మ, గొట్టిపెల్లి సర్పంచ్ గొల్ల జనార్దనరావు, యువకులు తదితరులున్నారు.

గ్రామీణ రహదారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని కరగాం పంచాయితీలో చిన్న కరగాం-నర్సింగపల్లి సిమ్మెంటు రహదారి నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు సుమారు రూ.90లక్షలతో ఈ రహదారి నిర్మాణం చేయబోతున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హాయాంలో గ్రామీణ రహదారులు కుంటుపడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో గ్రామీణ ప్రాంత రహదారులను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు కంకణం కట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరగాం పంచాయితీ సర్పంచ్, పంగ బావాజీనాయుడు, వైస్ సర్పంచ్, తోట శ్రీనివాసరావు, నరసన్నపేట వంశధార డిస్ట్రి బ్యూటరీ కమిటీ చైర్మన్, శిమ్మ చంద్రశేఖర్, సత్యవరం నీటి సంఘం అధ్యక్షులు, శిమ్మ లక్ష్మణరావు, కరగాం మాజీ సర్పంచ్, పంగ శ్రీరాములు, టిడిపి నాయ కులు, పాగోటి అప్పలనాయుడు, గొద్దు చిట్టిబాబు, తోట తవిటినాయుడు, చెట్టు కృష్ణమూర్తి, సవర శ్రీనివాసరావు, సాధు ఆనందరావు, పంగ వెంకటరమణ, గొద్దు పోలినాయుడు, యాళ్ళ రాము, పీస మోహనరావు, ఎంపిడిఓ, బి.మధుసూధనరావు, ఉపాధి హామీ ఏపిడి, యుగంధర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ అవతారం ఎత్తిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆమదాలవలస : తరగతి గదిలో ఉపాధ్యా యునిగా ఎమ్మెల్యే రవి కుమార్ అవతారమెత్తి విద్యార్థులకు హిత బోధ చేశారు. లక్ష్యసాధనలో విజయం వెంట పరుగులు తీయాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యసాధనకు విద్యతో పాటు విజ్ఞానం ఎంతో అవసరమని ఎమ్మె ల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం జ్యోతి రావు పూలే పాఠశాల విద్యార్థునులకు స్వీట్సు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థు లకు పాఠాలు నేర్పారు. తెలుగులో కొన్ని పాఠాల ను విద్యార్థులకు చదవమని దాని యొక్క సారాంశాన్ని వివరించారు. ఇంగ్లీషులో చదివించి అందు లో కొన్ని అర్థాలకు సమాధానాలు చెప్పి విద్యార్థు లకు క్షుణ్ణంగా పాఠాలను విద్యార్థులకు అర్థమ య్యే విధంగా బోధించారు. విద్యార్థులు చెప్పలేని కొన్ని సమాధానాలకు వివరించి బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు కు విద్య విజ్ఞానం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఏంతో కృషి చేస్తుందని తెలిపారు. పూలే అడుగుజాడల్లో ప్రతి విద్యార్థిని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. జీవితంలో విజయం సాధించా లంటే ఎన్నో అంశాలు ఇమిడి ఉంటాయన్నారు. కృషి పట్టుదల దీక్ష క్రమశిక్షణ వివిధ అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విజయం వెంట విద్యార్థులు పరుగులు తీయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. అయితే అదే సమయంలో అపజయం పాలైతే మరింత ఉత్సా హంతో లోటుపాట్లను గుర్తించి వాటిని సరిచేసు కుని ముందుకు నడవాలి అన్నారు. ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థునులు ఎదుర్కొంటున్నా సమస్యలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకను వెలికి తీయాలంటే నాణ్యమైన విద్య అవసరమని అన్నారు. విద్యార్థులకు ఎటు వంటి లోటుపాట్లు ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని చర్య లు తీసుకుంటున్నారని విద్యార్థులకు వివరించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కూడా అన్ని పాఠశాలలు, కళాశాలలో పర్యటించి లోటుపాట్లను తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన సమస్య లను పరిష్కరిస్తామని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. అలాగే వాష్ రూములు,బాత్ రూమ్ లు పాఠశాల అవ రణ పరిశిలించి విద్యార్థులకు కావలసిన వసతుల కల్పనకు తదితర పనులు పూర్తి చేసెందుకు అంచనాలను రూపొందించమన్నారు. పాఠశాల కు అవసరమైన వాటిని వివరిస్తే మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.వాసుదేవరావు, వైస్ ప్రిన్సిపాల్ పి. భవాని, నాయకులు కూన ఆంజనేయులు, కూన రాము, అన్నేపు భాస్కరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి మహిళలే ఆదర్శం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఉపాధ్యాయ వృత్తిలో మహిళలే ఆదర్శమని మాజీ సర్పంచ్ లు మెండ అప్పారావు, కుచెట్టి కాంతారావు అన్నారు. శుక్రవారం సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు మయూరి, భవాని, రోజారమణి, రజిని, పావని, ప్రవల్లికలను వారితో పాటు పప్పు కృష్ణారావు, దాచెట్టి కృష్ణారావు, విద్యాకమిటీ చైర్మన్ చింతలపూరి అప్పారావు పాఠశాల సిబ్బంది సన్మానించారు. అదేవిధంగా మహిళా ఉపాధ్యాయుల నిబద్ధతను వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు లఖినాన. వెంకటరమణ, నరసింహమూర్తి, ఆనందరావు హరిప్రసాద్ పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగాలకు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - మందస : మందస అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలో గిరిజన ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ సహాయకురాల పోస్టులకు నియామకంనకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని వసుందరదేవి గురువారం తెలిపారు. బలరాంపురం, బురసాయి, గోపితూరు, చపరాయి, దాలసరి, సవర మధ్య, సవర రాజపురం గ్రామాల్లో అంగన్వాడీ సహాయకురాల నియామకం కోసం అర్హులైన వారు ధరఖాస్తులు ఈ నెల 10వ తేదీ లోపల ధరఖాస్తులు మందస కార్యాలయానికి అందజేయాలని ఆమె తెలిపారు.

ఈనెల 5న ఉర్లాంలో ద్విగళ, అష్టావధానములు

విశాలాంధ్ర - నరసన్నపేట : ఈ నెల 5వ తేదీన మండలంలోని ఉర్లాం గ్రామంలో ద్విగళ, అష్టావధానములు నిర్వహించబడునని బంకుపల్లె శ్రీదివాకర్‌శర్మ, బంకుపల్లె సింహాచలశర్మ, కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఉర్లాం సంస్థానంలో నిర్వహించే ఈ అవధాన కార్యక్రమం కీర్తిశేషులు, బంకుపల్లె రామచంద్రమూర్తి సంస్మరణార్థం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకూ ద్విగళ కార్యక్రమం నిర్వహిస్తామని, మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకూ అష్టావధానములు నిర్వ హిస్తామని తెలిపారు. ఈ అవధాన కార్యక్రమంలో అవధాన సభా సంచాలకులు, బంకుపల్లె రమేశ శర్మ వ్యవహరిస్తారని, అవధానిని, డా.బులుసు అపర్ణ(భీమడోలు), అవధాని, సుసరాపు చంద్రశేఖరశర్మ (కోటబొమ్మాళి), అవధాని రంప సాయికుమార్ శర్మ (మల్లిఖార్జునపురం) పాల్గొంటారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పలు రంగాలకు చెందిన మేధావులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని, ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

ఘనంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో సావిత్రి బాపులే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మీ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ విభాగ అధ్యాపకురాలు ఎ.సునీత మాట్లాడుతూ అమ్మాయిలు అబ్బాయిలతో పోటీ పడి అన్ని రంగాల్లో దూసుకుపోవాలని, అప్పుడే సమ సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. విద్యార్థినీలు తరగతి గదిలో తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులై వివిధ అంశాలను బోధించారు. సావిత్రిబాయి పూలే జీవితం మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆంగ్ల అధ్యాపకురాలు దీపకుమారి వందనం సమర్పణ గావించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీలో సావిత్రి బాయి పూలే జయంతి...

విశాలాంధ్ర - హిరమండలం : ఘనంగా శుక్రవారం హిరమండలం లోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం లో 194వ సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమంను విద్యా ర్థినిలు, ఉపా ధ్యాయునిలతో కలిసి నిర్వహించడం జరిగిందని కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణ వేణి తెలిపారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ కృష్ణ వేణి మాట్లాడుతూ విద్య ద్వారా నే సామజిక సమానత్వం అభివృద్ధి సాధ్యపడుతుందని, సావిత్రి బాయి పూలే తన భర్త అయిన మహాత్మా జ్యోతి రావు పూలే వద్ద చదువు నేర్చుకో ని తన భర్త తో కలిసి సత్య సోదన సమాజ్ అనే సంస్థ ను స్థాపించి అసంస్థ ద్వారా బాల్య వివాహలు నిర్ములన, కుల వివక్షనిర్ములన, మూఢ నమ్మ కాలు నిర్మూలన, తదితం కార్యక్రమాలు ద్వారా ప్రజలు ను చైతన్య పరిచ్చారని కొనియాడారు.

నేటి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యా హ్నం భోజనం పథకం అందజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జనవరి 4 నుండి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు కళాశాల సిబ్బంది స్పష్టం చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండల కేంద్రంలో సారవకోట జూనియర్ కళాశాలలో మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు లాంచన ప్రాయంగా ప్రారంభిస్తారని ప్రిన్సిపాల్ సునీల్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం 134 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ది పొందుతారని తెలిపారు. ప్రస్తుతానికి ఈ పథకం జిల్లా పరిషత్ హై స్కూల్లో అమలు జరుగుతుందని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.

పలు ప్రాంతాల్లో ముమ్మరంగా రెండవ పంట ఉడుపులు



విశాలాంధ్ర - జలుమూరు : వంశధార ప్రధాన ఎడమ కాలువ దిగువున ఉన్న జలుమూరు, సారవకోట మండల పరిధిలో అనేక గ్రామాల్లో వందలాది ఎకరాల్లో వరి పంట రెండవ సాగు ముమ్మరంగా జరుగుతుంది. సారవకోట మండలం బద్రి కొత్తూరు, కుమ్మరి గుంట అనేక పంచాయతీ పరిధిలో జలుమూరు మండలం కమనపల్లి, అచ్యుతాపురం, మర్రివలస వివిధ ప్రాంతాల్లో వరి ఊడుపులూ ముమ్మరంగా సాగుతున్నాయి. నిన్నటి వరకు ఖరీఫ్ ధాన్యం అమ్మకాలు ఇతర పనులు పై జోరుగా ఉన్న రైతులు మళ్లీ రబీ పంటను సాగు చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు డిమాండ్లతో వారిని వెతుక్కుంటూ వ్యవసాయ పొలాల వద్దకు స్వయంగా రైతులు తీసుకువెళ్లడం ఆశ్చర్యకరంగా కనిపించింది.

ఐతమ్‌లో నూతన పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఈసిఈ విభాగంలో హెచ్ ఒడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వి.అశోక్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ శిరీష్ కుమార్ పాగోటి, డాక్టర్ హరి హర సంతోష్ దాడిలు నూతనంగా రచించిన ఏడబ్ల్యూఎస్ ఫర్ క్లౌడ్ కంప్యూటింగ్ అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వరరావు శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక ఆవశ్యకత గూర్చి వివరిస్తూ బిసిఎ, ఈసిఈ, సిఎస్ఈ కోర్సుల్లో క్లౌడ్ కంప్యూటింగ్ గూర్చి తెలుసుకోవాలనుకువారం దరికీ చాలా ఉపయోగపడుతుందని డైరెక్టర్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడే మరిన్ని పుస్తకాలను రచించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పుస్తకావిష్కరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్.శ్రీనివాసరావు, రచయితలు పాల్గొనగా డీన్ ఆరెన్డీ డాక్టర్ డి.శ్రీరాములు,బోదన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో మెరిసిన జస్వంత్ పాత్రో

విశాలాంధ్ర - పలాస : సదరన్ ఇండియా సైన్స్ ఫెస్ట్ 2024 -2025 విద్యా సంవ్సరానికి జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించబడిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జస్వంత్ పాత్రో తన ప్రతిభతో మెరిశారు. గైడ్ టీచర్ జినగ షణ్ముఖరావు ఆధ్వర్యంలో ప్రదర్శించిన రీజనరేటివ్ బ్రేకింగ్ సిస్టం ప్రాజెక్టుకు వ్యక్తిగత విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు. విజేతకు సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య ఉప విద్యాశాఖ అధికారులు విజయ కుమారి, విలియమ్స్ గారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నాడు. జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థి మరియు గైడ్ టీచర్ కు పాఠశాల హెచ్ఎం డి .దాశరథి గారు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న పోలీసు కానిస్టేబుల్ శారీరక దారుఢ్య పరీక్షలు

నాలుగో రోజు 118 మంది మహిళా అభ్యర్థినుల ఎంపిక

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పోలీసు కాని స్టేబుల్ నియమాక ప్రక్రియలో భాగంగా ఎచ్చెర్లలోని సాయుధ పోలీసు మైదానంలో శారీరక దారుఢ్య పరీక్షలు కొనసాగుతున్నాయి. గత నెల 30వ తేదీన ఈ ప్రక్రియ ప్రారంభమైంది. శుక్ర, శనివారాల్లో మహిళా అభ్యర్థి నులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన ఈ ప్రక్రియకు 587 మంది మహిళలు హాజరు కావల్సిఉండగా, 317 మంది హాజరయ్యారు. ఇందులో 118 మంది ఎంపికయ్యారు. ఎస్పీ కేవీ మహేశ్వరెడ్డి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన తొలి మూడు రోజుల్లో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో 611 మంది పురుషులు, నాలుగో రోజు జరిగిన ప్రక్రియలో 118 మంది మహిళలు అర్హత సాధించారు.

మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కృషి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం పలాస కాశీబుగ్గ 8 వార్డు లో గల నర్సిపురం కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు రోడ్డు మరియు డ్రైనేజీ వ్యవస్థ మరియు వీధి దీపాలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె స్పందిస్తూ తక్షణమే అన్ని సమస్యలపై చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ నడిపేన రామారావు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. నేటి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం కానున్న నేపథ్యంలో కళాశాల ప్రాంగణంలో ఉన్న చెత్తను సేకరించి, పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. జె. పాపారావు, జీ.విష్ణుమూర్తి, పి.హరి,కె. ఉగాది నాయుడు, బి.శ్రీనుబాబు, డి. అనసూయ, కె.కరుణశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘన సత్కారం

విశాలాంధ్ర - కవిటి : మండలం లోని వరక సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి,విధి నిర్వహణలో భాగంగా వేరొక సచివాలయం కు బదిలీ పై వెళ్లిన ఉద్యోగులకు గ్రామస్తులు, తోటి సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ మేరకు శుక్రవారం వరక సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు చేపట్టిన కుప్పల రవిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా విధులు చేపట్టిన జావిద్ లకు తోటి సిబ్బంది గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. అనంతరం వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శిగా విధుల్లో చేరిన మామిడి హరికృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్గా విధుల్లో చేరిన శ్రీలక్ష్మిలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రి పురియ,సచివాలయం ఉద్యోగులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావం సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - రణస్థలం : జనవరి 5వ తేదీన విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావం సభకు ప్రతి హిందూ బందువు తన భాద్యతగా భావించి హైందవ ధర్మ పరిరక్షణకు, దేవాలయాల పరిరక్షణకు అధిక సంఖ్యలో పాల్గొని హైందవ శంఖారావం సభకు మద్దతుగ నిలవాలని కిల్లారి రాజశేఖర్ పిలుపునిచ్చిన హిందూ సంఘ ప్రతినిధులు ఉన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట బందోబస్తు

అరసవల్లి రథసప్తమి వేడుకల బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : రథసప్తమి వేడుకలు లో భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని అధికారులని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సూచించారు. అరసవల్లి రథసప్తమి వేడుకల బందోబస్తు ఏర్పాట్లు ను శుక్రవారం జిల్లా ఎస్పీ పోలీసు, ఆలయ అధికారులు, అర్చకులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ క్రమంలో ముందుగా జిల్లా ఎస్పీ ఆలయ భౌగోళిక మ్యాప్, దేవస్థానం పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎక్కడెక్కడ ఎంతమంది బందోబస్తు అవసరమన్న విషయంపై అధికారులతో చర్చించారు. అనంతరం ప్రధాన సింహ ద్వారం, దర్శన మార్గాలు, బారికేడులు ఏర్పాటు, క్యూ లైన్లు, ప్రవేశ ద్వారం, మండపం, ఇంద్రపుష్కరణి, ఉచిత దర్శనం మార్గం, ప్రసాదం కౌంటర్లు, కేశ ఖండన తదితర ప్రదేశాలను జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. వేడుకలు నిమిత్తం శ్రీ సూర్యనారాయణ స్వామివారి దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు క్యూలైన్ మేనేజ్మెంట్, ప్రవేశ మార్గాలు వద్ద పోలీసు బందోబస్తు భద్రత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కొరకు ప్రత్యేకంగా స్థలాలు కేటాయించి ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉచిత దర్శనం మార్గంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున క్యూ లైన్ మేనేజ్మెంట్ క్రమ పద్ధతిలో ఉండాలని, భక్తులుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భారికేడులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అరసవల్లి రథసప్తమి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ ప్రకటించిన విషయం తెలిసిందే ఈ మేరకు ఫిబ్రవరి 2 3 4 తేదీలు రథసప్తమి జరుగనున్న నేపథ్యంలో వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న క్రమంలో పటిష్ట బందోబస్తు నకు ప్రత్యేక కార్యచరణ తో ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో విధులు నిర్వర్తించి రథసప్తమి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని సూచించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. పుష్కరిణి పరిసరాలలో అవసరమగు సిబ్బందిని కేటాయిస్తూ ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. దేవస్థానం పరిసరాలను పరిశీలించి ఎక్కడెక్కడ ఎంతమంది బందోబస్తు అవసరమగు అని విషయంపై అధికారులతో చర్చించారు. జిల్లా ఎస్పీ తో పాటు శ్రీకాకుళం డీఎస్పీ సి.హెచ్. వివేకానంద, ఈఓ భద్రాజి, సీఐలు పైడిపు నాయుడు, ఈశ్వర రావు, నాగరాజు, ఎస్సై హరికృష్ణ, ఆలయ అధికారులు, అర్చకులు ఉన్నారు.

జగనన్న కాలనీలో అనర్హులను గుర్తించి చర్యలు తీసుకోవాలి : జెడ్పీటీసీ దువ్వాడ వాణి

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి మండల కేంద్రంలో జగనన్న కాలనీలో అనర్హులను గుర్తించి చర్యలు తీసుకోవాలని జడ్పీటిసి దువ్వాడ వాణి అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సాధారణ సర్వ సభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముందుగా ప్రభుత్వం రైతులు దగ్గర నుంచి అధికారులు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే తమ బ్యాంకు ఖాతాలలో గంటల వ్యవధిలోనే నగదు జమ కావడం కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగతిమెట్ట జగనన్న కాలనీలో కొంత మంది అక్రమణదారులు దొంగ పట్టాలు సృష్టించి గృహ నిర్మాణాలు చేపట్టడంతో నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరిగిందని, జగనన్న కాలనీలో అక్రమ కట్టడాలను వెంటనే గుర్తించాలని దువ్వాడ వాణి అధికారులను కోరారు. జగనన్న కాలనీలో ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేస్తున్నారని, దీనిని రెవెన్యూ అధికారులు పూర్తిగా దర్యాప్తు చేయాలని అన్నారు. జగతిమెట్ట లేఅవుట్ లో అక్రమ కట్టడాలు అనర్హులను గుర్తించి నిర్మాణం ఏ స్థాయిలో ఉన్న వెంటనే తొలగించి నిజమైన లబ్ధిదారునికి అందజేయాలని దువ్వాడ వాణి అధికారులకు తెలిపారు. ఎటువంటి భూ సమస్యలు ఉన్న గ్రామ సభలో అర్జీలు చేస్తే పూర్తిగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అయితే సర్వే సభ సమావేశానికి ప్రధాన శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు పడుతున్న సమస్యల గురించి చర్చించిన ఈ సాధారణ సర్వే సభ సమావేశంలో సంబంధించిన అధికారులు హాజరు కాకపోతే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని, అధికారులు రాకపోయినప్పుడు సర్వే సభ సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారని ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, ఎంపీడీవో లక్ష్మీబాయి, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, పౌర సరఫరాలు, గ్రామీణ గృహ నిర్మాణ శాఖ, గ్రామపంచాయతీ, ఐసిడిఎస్, గ్రామీణ రక్షిత నేటి సరఫరా అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా జిల్లాను ప్రగతి పథంలో తీసుకువెళ్లాలి

జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అన్ని శాఖలు సమన్వయంతో పార్టీలకతీతంగా జిల్లాను ప్రగతిపథంలో తీసుకువెళ్లాలని, అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై నడుస్తూ జిల్లా అభివృద్ధి పథంలో పయనించేలా సమిష్టిగా పని చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, స్థాయి సంఘాల అధ్యక్షురాలు పిరియా విజయ అన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం నకు సంబంధించి 2వ, 4వ, 7వ మరియు 1వ స్థాయి సంఘాల సమావేశాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్ ఎన్ వి శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. 2, 4, 7 మరియు 1 స్థాయి సంఘ సమావేశాలలో ఆమదాలవలస శాసన సభ్యులు కూన రవికుమార్, నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తిపాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్యం, రహదారులు మరియు భవనాలు, విద్యుత్, నీటి పారుదల శాఖలు,జిల్లా గ్రామీణ నీటి యాజమాన్యసంస్థ, జిల్లా పంచాయతీ, గృహనిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖలు వారీగా సమీక్షలు నిర్వహించి సంబంధిత అధికారులుకు పలు సూచనలు జారీ చేశారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, బి.సి.కార్పొరేషన్, వ్యవసాయ శాఖ, ప్రణాళిక శాఖ, పట్టుపరిశ్రమ శాఖా, జిల్లా ఉద్యాన వన శాఖ, అదనపు అటవీ శాఖ, జిల్లా గ్రామీణ నీటి యాజమాన్యసంస్థ , జిల్లా పంచాయతీ, ఐ.సి.డి.ఎస్, గృహనిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖలు వారీగా సమీక్షలు నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు వారి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థులు విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో గత రెండు రోజులుగా జరుగుతున్న గ్రిగ్స్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ గిగ్స్ పోటీల ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొని మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గత రెండు రోజులుగా జరుగుతున్న గ్రిగ్స్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. సీనియర్స్ విభాగంలో వాలీబాల్ నుండి జీహెచ్ఎస్ బారువ ప్రథమ స్థానం, బ్యాడ్మింటన్ నుంచి జీహెచ్ఎస్ కవిటి,టెన్నికాయి ఉండి జడ్పీహెచ్ఎస్ బిర్లంగి, ఖోఖో నుండి జడ్పీహెచ్ఎస్ డొంకూరు, కబడ్డీ నుండి జడ్పీహెచ్ఎస్ ఈదుపుం, వాలీబాల్ ఏపీ మోడల్ స్కూల్ రాజపురం, బాడ్మింటన నుంచి ఏపీ మోడల్స్కూల్ పురుషోత్తపురం, విజయం సాధించారు.వారందరికీ ఎమ్మెల్సీ నర్తు రామా రావు, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ తో కలిసి బహుమతులు అంతజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.మల్లేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం, ధర్మారావు, మొగిలిపురి నాగేశ్వర రావు, వివిధ పాఠశాల పీడీలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల స్థితిగతులు బాగుంటేనే సమాజం అభివృద్ధి

ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : మహిళల స్థితిగతులు బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏపీటీఎఫ్ 257 ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అశోక్ పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రభుత్వ విప్ అశోక్ పూలమాలు వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఎంవి రమణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో మహిళా ఉపాధ్యాయ నిలు పోషిస్తున్న పాత్ర కీలకమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఎస్పి ఎస్ బి వి ప్రసాద్ రావు,వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాదరావు,ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్,బల్ల సురేష్, జిల్లా కార్యదర్శి చాణక్య,రాష్ట్ర కౌన్సిలర్ రాజేష్ , కవిటి మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు రుంకు కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ గార రాంబాబు, గ్రామస్తులు తమరాల హరినాథ్,పిరియా జోగయ్య,పూడి ప్రవీణ్, ఎస్ఎంసి చైర్మన్ దుమ్ము మల్లేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులందరూ సావిత్రిబాయి పూలే యొక్క ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ బిందు మాధవి అన్నారు. శుక్రవారం కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో మొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి నివాళులర్పించారు .అనంతరం విద్యార్థులకు సావిత్రిబాయి పూలే యొక్క ఆశయాలు ఉపాధ్యాయ వృత్తిలో ఆవిడ చేసిన సేవలు ముఖ్యంగా మహిళలకు ఆమె ఆదర్శమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని ముత్యాలపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో కీర్తిశేషులు పొల్లయి ఉత్తరమ్మ వల్లభరావు కుమారుడు హేమారావు దంపతులు, ఇంచార్జ్ హెచ్ఎం శ్రీరామ్మూర్తి సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి, ఉపాధ్యాయుడు మొర్రి గోపి, ఎస్ఎంసి చైర్మన్లు చిరంజీవమ్మ, లోకనాథం, వడ్డీ రాజేష్, చామంతి, జ్యోతి, రాధమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సంగీత పోటీలకు శిరీష ఎంపిక

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్‌లో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సూర్నీడి శిరీష కేంద్ర యువజన సర్వీసుల శాఖ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సంగీత పోటీలకు ఎంపికైంది. ఈ నెల 2వ తేదీన ఆన్లైన్ విధానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జానపద గీతాలు (సోలో) విభాగం సంగీతం పోటీల్లో పాల్గొన్న ఈమె ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా ఈ విద్యార్థినిని క్యాంపస్ డైరెక్టర్ కేవీజీడీ బాలాజీ, ఏవో ముని రామకృ ష్ణ, అకడమిక్ డీన్ కొర్ల మోహనకృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ గేదెల రవి అభినందించారు.

శ్రీ బానమ్మ రాములయ్య ట్రస్ట్ ఉదారత

విశాలాంధ్ర - కవిటి : శ్రీ బానమ్మ రాములయ్య ట్రస్ట్ సభ్యులు తమ ఉదారతను చాటు కున్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలో గల జగతి పంచాయతీలోని బట్టివాని పాలేం గ్రామానికి చెందిన భావన కావేరి గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతుంది. విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు, విశ్రాంత డి.ఎస్.పి ఎస్వివి ప్రసాద్ రావు శ్రీ బానమ్మ రాములయ్య ట్రస్ట్ ద్వారా భావన కావేరికి పదివేల రూపాయలు విలువచేసే నిత్యవసర వస్తువులు అందజేశారు. మరి ఇంత మంది దాతలు ముందుకు వచ్చి కావేరి ని ఆదుకోవాలని విశ్రాంతి డిఎస్పి ఎస్ వి వి ప్రసాద్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో మొగలిపూరి సీతాలు, పాపయ్య రెడ్డి, వెంకట్రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్లీ టోల్ ప్లాజా వద్ద ముమ్మర పోలీస్ తనిఖీలు

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం అర్లీ టోల్ ప్లాజా వద్ద శుక్రవారం సాయంత్రం సారవ కోట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. సారవకోట మండ లానికి సమీప దూరంలో ఒడిస్సా రాష్ట్రం ఉన్నందున అక్కడ నుండి గంజాయి మద్యం ఎటు వంటి దిగుమతులు రవాణా జరగకుండా చూసేందుకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. పలు వాహనాలను నిలుపుదల చేసి లోపల బయట తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా డాగ్ స్క్వాడ్ తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ అనిల్ కుమార్ తో పాటు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

రథసప్తమి అందరికి ఇంటి పండగ

- అందరి భాగస్వామ్యంతో రథసప్తమి పండుగను విజయవంతం చేద్దాం
- జిల్లా సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే సాంస్కృతిక కార్యక్రమాలు
- శాసనసభ్యులు గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అందరి భాగస్వామ్యంతో రథసప్తమి పండుగను విజయవంతం చేద్దామని స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రథసప్తమి వేడుకల నిర్వహణ పై వివిధ స్వచ్ఛంద సంస్థలు, భక్తుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించే కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రథసప్తమి రాష్ట్ర పండుగగా జరుపుకోవడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, నిధులు కూడా మంజూరు చేసినట్లు చెప్పారు.దర్శనానికి వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వివిధ స్వచ్ఛంద సంస్థలు సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. అందరమూ కలసి కట్టుగా రథసప్తమి పండుగలో భాగస్వామ్యం అయిన నాడే విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. రథసప్తమి వేడుకల్లో జిల్లా సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రథసప్తమి వేడుకల్లో అందరు స్వచ్ఛందంగా పాల్గొని సూచనలు, సలహాలు వివిధ స్వచ్ఛంద సంస్థలు, యోగా స్కూల్స్, హెూటల్స్ అసోసియేషన్ ల నుండి సలహా అందించేందుకు సమావేశానికి ఆహ్వానించినట్లు చెప్పారు. శ్రీకాకుళం నగర ప్రజలంతా లైటింగ్, డెకరేషన్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయాలు లైటింగ్ ఏర్పాటు చేస్తాయన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులుతో రథసప్తమి వేడుకలపై సుదీర్ఘంగా చర్చించినట్లు వివరించారు. సామూహిక సూర్య నమస్కారాలు ఫిబ్రవరి 2 వ తేదీన 80 అడుగుల రోడ్డులో ఉదయం 8 గంటలకు జరుగుతుందని, ఆరోజు 80 అడుగుల రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణ ఉంటుందని చెప్పారు. సూర్య నమస్కారాలను కర్టనరైజ్ చేస్తామన్నారు. జిల్లాలో ఉన్న అన్ని స్కూళ్లలో సూర్య నమస్కారాలు చేయడం జరుగుతుందని చెప్పారు. మున్సిపల్ గ్రౌండ్ లో స్పోర్ట్స్, రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. టూరిజం హెలీకాప్టర్, లేజర్ షో ఉంటాయన్నారు. లేజర్ షో, గేమ్స్ అండ్ స్పోర్ట్స్, తదితరమైనవి ఉంటాయన్నారు. వివిధ మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం దర్శనాలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఉచిత పాసులు జారీ ఉండదన్నారు. తాగునీరు, శానిటేషన్, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేయాలనుకునే వారు ముందుకు వచ్చి ముందుగా డిఆర్ఓ ను కలిస్తే స్థలం కేటాయిస్తారని చెప్పారు. వీలైనంత మందికి లోపల సేవ చేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా దర్శనం జరగాలని, డోనర్స్ వారి పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. ప్రపంచం మొత్తానికి వెలుగు నిచ్చే దేవుడు సూర్యాభగవానుడని, ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకలు పండగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రజలు నుండి, వివిధ స్వచ్ఛంద సంస్థలు నుండి అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుందన్నారు. రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా చేయడం జిల్లా వాసుల అదృష్టమన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలైన యూత్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ నుండి ప్రసాదరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం, మహిళలకు ఇబ్బంది లేకుండా మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయాలన్నారు. 5 వేల మందికి ఆర్గానిక్ బెల్లంతో తయారు చేసిన క్షీర పాయసం, పులిహెూర ఏర్పాటు చేస్తామన్నారు. స్థలం కేటాయించాలని కోరారు. ఎన్. సన్యాసిరావు స్వచ్ఛంద సంస్థ నుండి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న టెంపుల్ టూరిజం నమూనా లు ఏర్పాటు చేయాలని చెప్పగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఐదు వేల మందికి పులిహెూర ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు పులిహెూర అందించేందుకు ముందుకు వచ్చాయి. లయన్స్ క్లబ్ నుండి అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చెప్పుల స్టాండ్ సరఫరా చేసేందుకు స్వచ్ఛందలు ముందుకు వచ్చాయి. వివిధ స్వచ్ఛంద సంస్థల నుండి వాలంటీర్లను ఇస్తామన్నారు. డివిజనల్ పౌర సంబంధాల అధికారి నత్తల రాజు మాట్లాడుతూ రథసప్తమి రాష్ట్ర పండగ అయినందు వలన ఇతర రాష్ట్రాలకు వెళ్లే బస్సులు, ట్రైన్ లకు పోస్టర్ లు ద్వారా పబ్లిసిటీ చేయవచ్చన్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో టూరిజం సమాచార కేంద్రం ఉందని, ఆ సమాచార కేంద్రం ద్వారా రథసప్తమి వేడుకల గూర్చి పబ్లిసిటీ చేయవచ్చన్నారు. అరసవల్లి గ్రామస్తులకు ఉచిత దర్శనానికి ప్రతిపాదించినట్లు శాసన సభ్యులు చెప్పారు. డోనర్స్ కు మాత్రమే ఉచిత పాస్ లు జారీ చేస్తామని, 10వ తేదీ లోగా వారి వద్ద ఉన్న ప్రూఫ్ ను తీసుకువచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వాహనాలు ఎక్కడైతే ఆగుతాయో అక్కడ నుండి బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేస్తామన్నారు. టెంపుల్ ప్రోమో విడుదల చేస్తామని తెలిపారు. కళింగపట్నం వద్ద జెట్టీ, బీచ్ లు అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. అందరి భాగస్వామ్యంతో రథసప్తమి పండుగను విజయవంతం చేద్దామన్నారు. ప్రసాద్ పథకంలో వంద కోట్ల రూపాయలుతో డిపిఆర్ సిద్ధం చేసినట్లు చెప్పారు. డైరక్షన్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పగా మున్సిపాలిటీకి ఇప్పటికే నిధులు మంజూరు చేయడమైనదన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రథసప్తమి వేడుకలకు స్వచ్ఛంద సంస్థలు, తదితరులు తమ అమూల్యమైన సూచనలు, సలహాలను అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రథసప్తమి వేడుకల్లో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉప కలెక్టర్ పద్మావతి, ఈఓ. భద్రాజీ, కలెక్టరేట్ ఏవో సూర్య నారాయణ, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ చక్రవర్తి, రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

రూ.1.30 కోట్లతో రావులవలస-ఈదులవలస రహదారికి భూమిపూజ

విశాలాంధ్ర - నరసన్నపేట : గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే, బగ్గు రమణ మూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని రావులవలస-ఈదులవలస గ్రామాల మధ్య జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా సుమారు రూ.1.30 కోట్లతో రహదారి నిర్మా ణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ రావులవలస పంచాయితీ పరిధిలో మంచినీటి సమస్య ఉందని చెప్పారని, దీనిని పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడుతో చర్చించి, నియోజకవర్గంలో నాలుగు మండలాలకు వంశధార రిజర్వాయర్ నుండి త్రాగునీరు అందించేందుకు సుమారు రూ.300 కోట్లతో ప్రతి పాదనలు తయారు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పల్లి శంకరరావు, పంచిరెడ్డి సత్యం పాల్గొన్నారు.

రూ. 1కోటితో కిళ్ళాం రహదారికి భూమిపూజ

మండలంలోని దేవాది-మబగాం రహదారి నుండి కిళ్ళాం గ్రామం వరకూ సిమ్మెంటు రహదారిని రూ.1కోటి రూపాయలతో నిర్మాణం చేసేందుకు ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి శుక్రవారం శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి నిర్మాణంలో కాంట్రాక్టర్‌కు రైతు లందరూ సహకారం అందించాలని కోరారు. త్వరితగతిన రహదారి నిర్మాణం చేసినట్లయితే కిళ్ళాం గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్, బి.రామన్న, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, శిమ్మ చంద్రశేఖర్, టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, అడపా చంద్రశేఖర్, మోహన్ పాల్గొన్నారు.

భారతదేశం గర్వించే స్థాయికి క్రీడాకారులు ఎదగాలి : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : భారతదేశం గర్వించే స్థాయికి క్రీడాకారులు ఎదగాలని క్రీడల్లో విజేతలుగా రాణించాలని ఉద్యోగాల్లో రిజర్వేషన్, దేశం గర్వించే స్థాయికి ఎదగాలని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రువారం మండలంలో మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రిగ్స్ ఆటల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంఎల్ఎ బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బగ్గు రమణమూర్తి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. క్రీడాకారులు లక్ష్యాలను నిర్దేశించుకుని క్రీడాకారులు క్రమ శిక్షణతో నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరితో ప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలాకి నీటిసంఘం డిస్ట్రిబ్యూటర్ మిరియాపిల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కరరావు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిపల్లిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం అనురాధ సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.అనురాధ విద్యార్థులకు వివరించారు. ఆనాటి సమాజంలో మూడవ విశ్వాసాలను, బాల్యవివాహాలను, సతి సహగమనానని రూపుమాపణలు అమితమైన కృషిచేసి అణగారిన వర్గాలకు శూద్రులకు విద్యను అందించుటలో సావిత్రిబాయి పూలే చేసిన కృషి లాగ నియమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.జగదీశ్వరరావు కే.దాలయ్య, కె.నారాయణరావు, పి.చిన్నారావు, బి.ఆనంద్ రావు, బాడన నారాయణరావు, రమేష్ మహిళా ఉపాధ్యాయులైన జ్యోతి, కె సుధారాణి, సిహెచ్.భారతి, ఎం.మోహిని కుమారి పాల్గొన్నారు.

రాజపురంలో పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - కవిటి : రాజపురం గ్రామంలో సోంపేటకు చెందిన శ్రీశయన చైతన్య దీపిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ ఒన్ గైడ్స్ అందజేయడం జరిగింది. బాలుర ఉన్నత పాఠశాల, బాలికొన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్‌లో 19 మంది శ్రీశయన విద్యార్థులకు శుక్రవారం పుస్తకాలు అందించడం జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 160 మంది విద్యార్థులకు పుస్తకాలు అందించడంలో భాగంగా శుక్రవారం రాజపురంలో అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు దేవాడ మోహనరావు, ప్రధాన కార్యదర్శి దుద్ది వీర్రాజు మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత మైన భవిష్యత్ కు సోపానం వేయాలని కోరారు. ఈ ఏడాది పదోతరగతిలో మంచి ప్రతిభ సాధించే శ్రీశయన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బల్ల జానకిరావు, దూగాన లోకనాథం, మాజీ ఎంపీటీసీ బత్తిన హేమచలం, భాస్కరరావు, మరిడి చంద్రయ్య, వెంకటస్వామి, యాదవరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ విజేత రాపాక

విశాలాంధ్ర - పొందూరు : సంక్రాంతి సందర్భంగా మండలం రాపాక గ్రామం లో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలలో రాపాక జట్లు విజేతలుగా నిలిచాయి. కబడ్డీ, వాలీబాల్ పోటీలలో రస వత్తరంగా సాగిన ఫైనల్పోటీలలో కబడ్డీలో రాపాక ప్రథమ స్థానం, ఎస్ఎంపురం జట్టు ద్వితీయస్థానంలో నిలిచాయి. వాలీబాల్పోటీలలోను రాపాక ప్రథమస్థానం, ఎస్ఎంపురం జట్లు ప్రథమ, ద్వి తీయస్థానాలలో నిలిచాయి. బహుమతి ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై వి. సత్య నారాయణ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రీడాస్ఫూర్తిని నింపుతాయని, శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి బలగ శంకరభాస్కర్. టీడీపీ నాయకులు ఖండ్రాపు శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రతినిధి కొంచాడ గిరిబాబు, కె. సన్యాసి, శేషగిరి, జనసేన నాయకులు చిన్నంనాయు డు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో మెరిసిన 'దీపక్'

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ ఎగ్జి బిషన్‌లో పట్ట ణానికి చెందిన పాండవ దీపక్ కుమార్ ప్రథమ బహు మతి దక్కించుకుని మెరిసాడు. న్యాయవాది నారాయణ సాహూ సంధ్యారాణిల మొదటి సంతానం దీపక్ చిన్నతనం నుండి చదువుతో పాటు కొత్త అన్వేషణలకు ప్రాధాన్యత ఇస్తూ మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ వివిధ ఎగ్జిబిషన్లలో తన ప్రతిభను చాటుకుంటున్నాడు. మెట్రో నగరాల్లో తీవ్ర కాలుష్య ప్రభావంతో స్వచ్ఛమైన ప్రాణ వాయువు కొరత ఏర్పడుతున్న తరుణంలో చెఱువుల్లో ద్రవ రూపంలో ఉండే (ఆల్గే) పాకులోని సిలీంద్రాలను ఆక్సిజన్ సృష్టింవచ్చనే ఆలోచనతో ప్రాజెక్టును సోదరుడు ప్రణీత్‌తో కలిసి తయారు చేసాడు. కొద్ది నీటితో నింపిన కంటైనర్‌లో పాకు పెట్టి, దానికి అవసరమైన వేడిని అందివ్వడానికి పైన సోలార్ ప్యానల్ పెట్టడం ద్వారా పరిసరాల్లోని కార్బన్ డై ఆక్సైడ్‌ను అది గ్రహించి, ఆక్సిజన్ ఉత్పత్తి, అదే క్రమంలో మొబైల్ ఛార్జింగ్‌కు ఉపయోగపడేలా తేలిక పాటి విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న విధానాన్ని ప్రయోగాత్మక వివరించాడు. ఏ.పి మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న దీపక్ సృజనాత్మకతకు తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకుల ప్రోత్సాహం తోడవ్వడంతో జిల్లా స్థాయిలో తన ప్రతిభను నిరూపించుకుని విజయం సాధించాడు. మెట్రో నగరాల్లో ఓ ప్రక్క వాతావరణ కాలుష్యం, రోడ్ల చివర్లో మొక్కలు నాటే అవకాశం లేని ప్రాంతాల్లో ప్రత్యేకమైన కంటైనర్‌లు ఏర్పాటు చేసి, అక్కడే వ్యక్తులు కూర్చునేందుకు వీలుగా దిమ్మెలు, కంటైనర్ దిగువ భాగంలో విద్యుత్ గ్రాహకం ఏర్పాటు చేయడం ద్వారా ఆక్సిజన్‌తో పాటు అక్కడ కూర్చునే వ్యక్తులు మొబైల్ కూడా చార్జ్ చేసుకోవచ్చని తన ప్రయోగం ద్వారా విశదీకించి పరిశీలకుల మన్ననలు పొందాడు.

చైతన్యస్ఫూర్తి సావిత్రి భాయి పూలే

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : సంఘ సంస్కర్తగా, తొలి ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా సావిత్రిభాయి పూలే సమాజ చైతన్యానికి చిరునామాగా నిలిచారని వక్తలు అభిప్రాయపడ్డారు. సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో శ క్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డాక్టర్ సీహెచ్.రాజశేఖరరావు, ఎస్వో డాక్టర్ కె.సామ్రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు సోంపేట రీసర్వే ప్రారంభం

విశాలాంధ్ర - సోంపేట : భూముల రీసర్వే కార్యక్రమం సోంపేట మండలంలో మూల పొలం గ్రామంలో శనివారం ప్రారంభిస్తున్నట్లు తహశీల్దార్ బి.అప్పలస్వామి తెలిపారు. ఈ మేరకు గ్రామస్తులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సిబ్బందితో కలిసి శనివారం మూలపొలం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి రైతు తమకున్న భూములను రెవెన్యూ యంత్రాంగం ద్వారా రీసర్వే చేయించుకుని తప్పొప్పులను సవరించుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెల్సిందే. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం గతంలో చేపట్టిన రీసర్వేను రద్దు చేసింది. తాజాగా ఎటువంటి పొరపాట్లుకు తావు లేకుండా పారదర్శకంగా రైతులకు అవసరమైన రీసర్వే చేయించేందుకు సమాయత్తమైంది. మూలపొలం ర్యాలీ కార్యక్రమంలో ఆర్ఐ ఢిల్లీరావు, విలేజ్ సర్వేయర్ శ్యాంసుందర్, ఐకెపి సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలో స్థానిక బీసీ సంఘాల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు ఆధ్వర్యంలో శనివారం పంచాయతీ పార్కు ఆవరణలో సావిత్రిభాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనేక మందితో కలిసి సావిత్రిభాయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళలు కూడా చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షిస్తూ ఆ దిశగా ఆమె ఎంతో కృషి చేశారు. ఆమె కృషిని, గొప్పతనాన్ని ప్రభుత్వం సావిత్రిబాయి జయంతి రోజున జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో పిట్ట హేమచంద్రరావు, ప్రవీణ్‌కుమార్, మురళి, జోగారావు, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయ్ జయంతి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో స్త్రీ విద్యకు బీజం వేసిన సంఘ సంస్కర్త తొలి మహిళా అధ్యాపకురాలు సావిత్రి బాయి పూలె జయంతి వేడుకలను పాఠశాల ఛైర్మన్ దక్కత క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలె చిత్రపటానికి పూల మాలతో అలంకరించి నివాళులు అర్పించారు. నిరక్షరా స్యురాలిగా ఉన్న ఆమె భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యా వంతురాలై, నిమ్మ కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించిందని, 1848లో దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభిం చిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, ఆమె సేవలు నేటి తరానికి ఆదర్శనీయమైనవని విద్యార్థులకు వివరించారు.

వంశధార ప్రధాన ఎడమ కాలువపై అక్రమ నీటి ఇంజన్లు పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - జలుమూరు : రైతాంగానికి సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని కొందరు అక్రమ దారుల వలన అనుకున్న లక్ష్యాన్ని సాధించలేక పోతున్నారని పలు ప్రాంత రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు. గొట్టా బ్యారేజ్ నుండి దిగు ప్రాంతాలకి ఎడమ కాలువ ద్వారా నీరు అందించేందుకు ప్రణాళిక ప్రకారం సాగునీరు సరఫరా అవ్వవలసి ఉంది. మధ్యలో కాలువలపై ఎటువంటి నిబంధనలు పాటించకుండా గట్లును తవ్వి దిగువ ప్రాంతంలో పైపులు ఏర్పాటు చేసి గట్టుపై నీటి ఇంజన్లు ఏర్పాటు చేయడంతో దిగు ప్రాంతాలకి సకాలంలో సాగునీరు అందడం లేదని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. పలువురు రైతులు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన సంబంధిత వంశధార శాఖ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం పై విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు పరిశీలించి ఇటువంటి వాటిని నిషేధించాలని వారిపై చర్యలు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.

కొమ్మనాపల్లి అలుదు గ్రామాల్లో ఆగని ఆరు బయట మూత్ర విసర్జన

విశాలాంధ్ర - జలుమూరు : గ్రామస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలను శరవేగంతో సక్రమంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఎంతో యోచిస్తున్న గ్రామస్థాయిలో దానికి భిన్నంగా ఆరుబయట మూత్ర విసర్జన దారిద్రంగా కనిపిస్తుంది. జలుమూరు మండలం కొమనాపల్లి ప్రధాన రహదారి ప్రక్కన సారవకోట మండలం అలుదు గ్రామం ప్రధాన రహదారి ప్రక్కన బాహాటంగా ఆరు బయట మూత్ర విసర్జన జరుగుతుంది. అందరి అధికారులు ఎన్ని మార్లు విన్నవించిన ఈ చర్యలు మానడం లేదు. నరసన్నపేట నుండి పాతపట్నం వెళ్లే ప్రధాన హైవే రోడ్డు పక్కలదిలో కిలోమీటర్ వరకు ముక్కు మూసుకొని ప్రయాణం సాగిస్తున్నారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగానికి వెళ్లే ప్రధాన రహదారి కొమ్మనాపల్లి రోడ్డుపై ఆరుబయట మూత్ర విసర్జన వలన కంపు కొడుతుందని, అనేక అనర్థాలు అనారోగ్యాలు వస్తున్న అధికారులు కఠిన చర్యలు లేకపోతే ఇది అమలు జరగదని పలువురు అభిప్రాయ వ్యక్తపరిచారు.

స్వర్గీయ డోల చేసిన సేవలు దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర - పోలాకి : స్వర్గీయ మాజీ శాసన సభ్యులు డోల సీతారాములునాయుడు ప్రజలకు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేమని దేశానికి ఆదర్శమని వారిని ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక సర్పంచ్ ప్రతినిధి మజ్జి లక్ష్మీ నారాయణ అన్నారు. శుక్రవారం సచివాలయం ప్రాంగణంలో పోలాకి కమిటీసభ్యులు ఆ ప్రాంతవాసులు అక్కడికి చేరుకొని ఎనిమిదవ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోల సీతారాములనాయుడు విగ్రహానికి తనయుడు మాజీ డిసిసిబి చైర్మన్ డోల జగన్ అభిమానులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి నేతింటి వల్లన్నాయుడు మాస్టారు. లుకలాపు రాంబాబు, ఎంపీపీ ప్రతినిధి తూలుగు అశోక్, కె.ఎర్రంనాయుడు, కె.చిన్నప్పన్న, వై.రామారావు, ఎస్.కసవయ్య, ఆర్ త్రినాధ రావు, రాజప్పలరెడ్డి తదితరులు పాల్గొని నివాళులార్పించారు.

107 డీలర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

- ఆమదాలవలస లో 31 పోస్టులు
- ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష

విశాలాంధ్ర - ఆమదాలవలస : జిల్లాలోని ఎఫ్పీ రేషన్ 107 డీలర్ పోస్టుకు నోటి ఫికేషన్ శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ దరఖాస్తుదారుడు అర్హతలు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని, 18సం వత్సరాలు పూర్తయి 40 సంవత్సరాలు మించి ఉండకూడదని తెలిపారు. 02.01.2025 నుండి 23.01.2025 సాయంకాలం 5:00 గంటలు వరకు దరఖాస్తులు స్వీక రించబడునని తెలిపారు. ఆ దరఖాస్తులో గల అన్ని వివరములు పూరించి గెజి టెడ్ అధికారిచే అటేస్టేషన్ చేయించిన అన్ని ధ్రువీ పత్రములు జతచేసి దరఖాస్తుతో పాటుగా ఎంపిక ప్రక్రియ కొరకు నిర్ణీత రుసము 600/- రూపాయలు ను డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు పత్రాలు ధ్రువీకరణ చేసి 31.01.2025 తేదీన హాల్ టిక్కెట్లు జారీ చేస్తామని, తే.05.02.2025 దీ ఉదయం 11 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళం లో 80 మార్కులకు రాత పరీక్ష నిర్వహించ బడుతుందని, అర్హత సాధించిన వారికీ తే09.02.2025దీ న శ్రీకాకుళం డివిజనల్ అధికారి వారి కార్యాలయములో 20 మార్కులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తా మని ఈ సందర్భంగా తెలిపారు. చౌక ధరల దుకాణముల వివరాలు... ఆమదాలవలస మండలంలో 8 ఖాళీలు ఉండగా కొర్లకోట గ్రామం(ఓసి), చిన్నజోన్నల వలస(ఓసి), నిమ్మ తోర్లాడ(ఓసి), ఆమదాలవలస (బిసి బి), పాత ఆమదాలవలస (బిసి ఎ), ఐ.జె. నాయుడు కాలని(ఓసి), 13 వ వార్డు ఆమదాలవలస(బి సి బి), జగ్గుశాస్త్రుల పేట, బైరిశాస్త్రుల పేట, పార్వతీస్వరుని పేట ఈడబ్ల్యూఎస్ (డబ్ల్యు) ఉన్నట్లు పేర్కొన్నారు. బూర్జ మండలంలో 3 ఖాళీలు ఉండగా అందులో ఉప్పపేట (ఎస్ సి), లాభం(బిసి బి), నారాయణపురం(ఎస్ సి), పొందూరు మండలంలో 16 ఖాళీలు ఉండగా అందులో పొందూరు - 2- బీసీ బి దళ్ళిపేట ఈడబ్ల్యూఎస్ (డబ్ల్యూ), గోరింట ఎస్ ఎస్ సి ఉమెన్, బురిడి కంచరం %××% ఓసి ఉమెన్, పిల్లలవలస ఓసి, అలమాజి పేట ఓసి ఉమెన్ గండ్రేడు ఓసి, ధర్మాపురం - 2- ఎస్సీ, తాడివలస - 2 - బి సి ఏ, తండ్యం 2 ఓసి, బగవన్ దాసుపేట - 1- బి సి బి, బగవన్ దాసుపేట - 2 - ఈడబ్ల్యూఎస్, ఎరకలపేట ఎస్టి, కొల్లిపేట ఓసి, ఎస్ జి ఎన్ పేట బి సి బి, లక్ష్మి పేట ఎంఐ (మెంటల్లి ఇల్నెస్), ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఆర్డీవో తెలిపారు.

సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి మహిళా ఉపాధ్యాయులకు ఉంది

విశాలాంధ్ర - పొందూరు : సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తి మహిళలకు, ముఖ్యంగా మహిళా ఉపా ద్యాయులకు ఉందని తోలాపి జెడ్పీఉన్నత పాఠశాల హెచ్ఎం వి. సత్యరాజు అన్నారు. పాఠశాలలో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుని మానిక్యం రాజసుందరి సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. చిన్నారులను ప్రభావితం చేయగలిగేతి తలులే నని, తల్లే ఉపాధ్యాయునిగా మారితే చిన్నారుల భవి ష్యత్తుకు తిరుగుండదని అన్నారు. ఈ సందర్భంగా రాజసుందరి సేవలను ఉపాధ్యాయులు, విద్యార్థులు కొనియాడారు. రాజసుందరిని దుశ్శాలువ, మెమొంటోతో సన్మానించారు. అంతకు ముందు సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.

ఆడపిల్లలకు ఆనాడే చదువు చెప్పిన వనిత సావిత్రిబాయి

ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి : సుమారు 170 ఏళ్ల క్రితం ఆడపిల్లలకు ప్రత్యేక స్కూలు పెట్టి వారి చదువుకు పాటుపడిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ సందర్భంగా కవిటి మండలంలో గల కొత్తపుట్టుగ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతిని సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే భారతీయ మొదటి ఉపాధ్యాయులని, స్త్రీ విద్య కై ఎనలేని కృషిచేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, మహిళా ఉపాధ్యాయినిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్‌పై పలు ప్రాంతాల్లో డాగ్ స్కాడ్ తనిఖీలు

విశాలాంధ్ర - జలుమూరు : పలు మారక ద్రవ్యాలు అమ్మకాలుపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పలు ప్రాంతాల్లో డాగ్స్కేట్ తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు జలుమూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ బాబు ఆధ్వర్యంలో జలుమూరు మండలం తిలారురైల్వే స్టేషన్ చల్లవానిపేట కొమనాపల్లి గ్రామంలో పలు దుకాణాల్లో ఈ తనికీలు చేపట్టారు ఎటువంటి నిషేధ వస్తువులను అమ్మకాలు చేస్తే చట్టరీత్యా చర్యలు చేపడతామని ఎస్సై తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిబ్బంది డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.